క్లుప్తంగా

'ఎల్‌ఆర్‌ఎస్ హెల్ప్‌డెస్క్' ఏర్పాటు



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో ఎల్‌ఆర్‌ఎస్ 2020పై హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్‌రాజు శనివారం తెలిపారు. అలాగే ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల ప్రాసెసింగ్ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. దరఖాస్తు చేసుకున్న వారు ఏమైన సమస్యలు ఉంటే టౌన్ ప్లానింగ్ అధికారి అంజనేయులు 98481 69830, సూపర్‌వైజర్ వెంకటేష్(హెల్ప్‌డెస్క్ ఇన్‌చార్జి)6301707191, ఆపరేటర్ ప్రభాకర్ 8801805775కు సంప్రదించాలన్నారు.

ప్రత్యేక బస్సు నడపాలి

నవీపేట: మండలంలోని మారుమూల గ్రామమైన నందిగామకు ప్రత్యేక ఆర్టీసీ బస్సును వేయాలని గ్రామస్తులు కోరారు. ఈమేరకు వారు శనివారం ఆర్టీసీ డిపో–2 సూపరింటెండెంట్ శ్రీలతకు వినతిపత్రం సమర్పించారు. మండలంలోని మద్దెపల్లి, నందిగామలకు ఒకే బస్సును వేయడంతో విద్యార్థులు, ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. వీడీసీ ప్రతినిధులు సంజీవ్, భూంరావ్, లాలూ యాదవ్, అనంతరావ్, మహేష్, మహదేవ్, రాజు తదితరులు ఉన్నారు.

నిధులు విడుదల చేయాలి



వర్ని: మండలంలో సమస్యల పరిష్కారానికి నిధులు విడుదల చేయాలని మండల కాంగ్రెస్ నాయకులు కోరారు. ఇటీవల ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుగా ప్రభుత్వం నియమించడంతో చందూరు మండల కాంగ్రెస్ నాయకులు శనివారం బాన్సువాడలో పోచారంను కలిసి సన్మానించి, అభినందనలు తెలియజేశారు. మండలంలో అభివృద్ధి పనులకు నిధులు ఇవ్వాలన్నారు. ప్యారం అశోక్ యాదవ్, రుక్మిణి రామిరెడ్డి, గుర్తి వెంకటేశ్వరరావు, రామ్‌రెడ్డి, సాయిలు, రమేష్, నవీన్ పాల్గొన్నారు.

తాగునీటి సౌకర్యం కల్పించండి

బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని 19వ వార్డులో తాగునీటి ఎద్దడితో వార్డు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే తాగునీటి వసతి కల్పించాలని వార్డు కౌన్సిలర్, బీఆర్‌ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బెంజర్ గంగారాం కోరారు. శనివారం జాయింట్ కలెక్టర్ కిరణ్‌కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. గంగారాం మాట్లాడుతూ.. అలాగే బల్దియా పరిధిలో పారిశుధ్యం సమస్యలు నెలకొన్నాయని, అధికారులు స్పందించి బల్దియా సమస్యలను పరిష్కరించాలని కోరారు.

పోలీసుల భారీ బందోబస్తు

బాల్కొండ: ఆర్మూర్‌లో ధర్నాకు రైతు సంఘాలు పిలుపునివ్వడంతో శనివారం బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాల పరిధిలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. ప్రధాన కూడలీల వద్ద ఎలాంటి రాస్తారోకోలు చేయకుండ బందోబస్తు నిర్వహించారు. ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్‌రెడ్డి బందోబస్తును పర్యవేక్షించారు. రైతులకు ధర్నా చేసుకోవడానికి అనుమతిచ్చిన సమయాన్ని వినియోగించుకోవాలన్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండ చూడాలని కోరారు.

హిందువులు ఐకమత్యంగా ఉండాలి



ఆర్మూర్‌టౌన్: హిందువులందరూ ఐకమత్యంగా ఉండాలని ఆర్‌ఎస్‌ఎస్ విభాగ్ సహ కార్యవాహా ఓరుగంటి శ్రీనివాస్, ధనంజయ్ అన్నారు. ఆర్మూర్‌లోని మేరు సంఘంలో శనివారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హిందూ బంధువుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. హిందువులపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు. హిందూధర్మం యొక్క విశిష్టతను కాపాడుకోవాలన్నారు. వీహెచ్‌పీ సభ్యులు గంగాచరణ్, గాజుల దయానంద్, లక్కి, రవి, కార్యర్తలు పాల్గొన్నారు.

యువత చెడు వ్యసనాలకు బానిసలు కావద్దు

బోధన్‌టౌన్(బోధన్): యువత మాదక ద్రవ్యాలకు, చెడు వ్యసనాలకు బానిసలు కావొద్దని, బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోరాదని అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సమ్మయ్య అన్నారు. పట్టణంలోని, విజయసాయి జూనియర్ కళాశాల, నారాయణ పాఠశాలలో శనివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలు, చెడు వ్యసనాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. సమయ్య మాట్లాడుతూ.. యువత చెడు వ్యసనాలకు బానిసలు అవడం వల్ల వారి జీవితమే కాకుండా కుటుంబం సైతం విచ్ఛిన్నం అవుతుందన్నారు. క్లబ్ ప్రతినిధులు బాలగంగాధర్, కరస్పాండెంట్ సుబ్బారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

బడుల్లో ఘనంగా కృష్ణాష్టమి



భీమ్‌గల్‌లో ఉట్టి కొడుతున్న చిన్నారులు



కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో విద్యార్థులు

సాక్షి నెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని పలు ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థల్లో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా మండలాలు, గ్రామాల్లోని పాఠశాలల్లో విద్యార్థినీవిద్యార్థులు గోపిక, రాధశ్రీకృష్ణుల వేషధారణతో అలరించారు. ఆయా పాఠశాలల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయులు కృష్ణాష్టమి విశిష్టతను విద్యార్థులకు వివరించారు. అనంతరం చిన్నారులు ఉట్టికొట్టె కార్యక్రమం నిర్వహించారు. అలాగే పలు పాఠశాలల్లో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ముప్కాల్ మండలం వేంపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల్లో నిజామబాద్ ఎంపీ అర్వింద్ పాల్గొన్నారు. పిల్లలతో కలిసి ఉట్టి కొట్టారు. అనంతరం గ్రామానికి చెందిన జేఈఈలో ర్యాంకు సాధించిన చరణ్‌ను అభినందిచారు.



కోటగిరిలో ఉట్టి కొడుతున్న చిన్నారి



బాల్కొండలో



ఆర్మూర్‌లో..



మామిడిపల్లిలో..



పచ్చల నడ్కుడలో..



కిసాన్‌నగర్‌లో..



ఆర్మూర్ పట్టణంలో..



నందిపేటలో..



సాలూరలో..



వేంపల్లిలో కృష్ణాష్టమి వేడుకల్లో ఎంపీ అర్వింద్

రెంజల్ పీఆర్టీయూ కమిటీ..



రెంజల్(బోధన్): మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో శనివారం మండల పీఆర్టీయూ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సోమలింగంగౌడ్ (దూపల్లి, హైస్కూల్), ప్రధాన కార్యదర్శిగా కిషోర్‌కుమార్ రెంజల్ హైస్కూల్) ఎన్నికయ్యారు. అసోషియోట్ ప్రెసిడెంట్‌గా రఫీఖుల్ ఆజీమ్, ఉపాధ్యక్షురాలిగా అపర్ణ, కార్యదర్శిగా శ్రీనివాస్‌రెడ్డి, మహిళా కార్యదర్శిగా రాజశ్రీ ఎన్నికయ్యారు. వారితో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మోహన్‌రెడ్డి, వెంకటేశ్‌గౌడ్‌లు ప్రమాణస్వీకారం చేయించి, నియామకపత్రాలను అందించారు.

ముప్కాల్, మెండోరా మండలాల్లో..

బాల్కొండ: ముప్కాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ముప్కాల్, మెండోరా మండలాల పీఆర్టీయూ నూతన కార్యవర్గాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముప్కాల్ మండల అధ్యక్షుడిగా కొత్తపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా నవీన్, కార్యదర్శిగా రాజేశ్, అసోషియేట్ అధ్యక్షుడిగా రవి, మహిళ అధ్యక్షురాలిగా ఇందిర ఎన్నికయ్యారు. మెండోరా మండల అధ్యక్షుడిగా సురేందర్, ప్రధాన కార్యదర్శిగా నర్సింలు, కార్యదర్శిగా వినోద్, అసోషియేట్ అధ్యక్షుడిగా శ్రీనివాస్, మహిళ అధ్యక్షురాలిగా ఉషారాణి ఎన్నికయ్యారు.

నూతన కార్యవర్గం..



బాధ్యతల స్వీకరణ



బాల్కొండ: ముప్కాల్ మండల ఏవో సాయికృష్ణ శనివారం బాధ్యతలు స్వీకరించారు. భీంగల్ మండలం నుంచి ఆయన బదిలీపై వచ్చాడు. గతంలో ఇక్కడ విధులు నిర్వర్తించిన రాజ్‌కుమార్ బదిలీపై జగిత్యాల్ జిల్లాకు వెళ్లాడు.

నియామకం



మాక్లూర్: మండలంలోని వల్లబాపూర్ గ్రామానికి చెందిన కిషన్ ధర్మసమాజ్ పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం మండల అధ్యక్షుడు రమేష్ మండల కేంద్రంలో ఆయననకు నియామకపత్రం అంద జేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ కోర్టు పీపీగా శ్యాంరావు



బోధన్: పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది, బోధన్ ఐదవ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు అడిషన్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పని చేస్తున్నశ్యాంరావును శనివారం నిజామాబాద్ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ కోర్టు ఇన్‌చార్జి పీపీగా నియమిస్తూ శనివారం రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ వైజయంతి ఉత్వర్వులు జారీ చేశారు. ఈ కోర్టు పీపీగా పని చేసిన రవిరాజ్ పదవీ కాలం పూర్తయినందున ఇన్‌చార్జి పీపీని నియమించినట్లు వారు పేర్కొన్నారు.

సంక్షిప్తం

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఆర్మూర్‌టౌన్: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులకు గురికాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ అధికారులు సూచించారు. ఆర్మూర్‌లోని 7, 10, 24 వార్డుల్లో నిల్వ ఉన్న నీటిలో శనివారం మున్సిపల్ అధికారులు గంబూషియా చేపలు విడుదల చేశారు. దోమలు వృద్ధి చెందకుండా ఉండేందుకు ఈచేపలు వేసినట్లు వారు తెలిపారు. అధికారులు రాజు, మోహన్, సిబ్బంది ఉన్నారు

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

రెంజల్(బోధన్)/నవీపేట/కమ్మర్‌పల్లి/వేల్పూర్: రెంజల్, నవీపేట్, కమ్మర్‌పల్లి, వేల్పూర్ మండలాల్లో శనివారం పలువురు లబ్ధిదారులకు మంజూరైన (ముఖ్యమంత్రి సహాయనిధి) సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు.

ఆర్థికసాయం అందజేత

భీమ్‌గల్: మండలంలోని ముచ్కూర్ గ్రామానికి చెందిన పాన్నాల గంగు వైద్య చికిత్స కోసం శనివారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ రూ.పదివేలు ఆర్థికసాయం ప్రకటించగా, స్థానిక నాయకులు బాధిత కుటుంబానికి అందజేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు..



బాల్కొండ: మండల కేంద్రంలోని మహతీ ఆశ్రమ విద్యార్థులకు శనివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణీ చేశారు. హెచ్ఎం నర్సయ్య, క్లబ్ అధ్యక్షుడు పృథ్వీరాజ్, సభ్యులు విజయానంద్, సురేశ్, దశరత్ పాల్గొన్నారు.

పిప్రి గ్రామంలో..

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం పిప్రి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శనివారం నోముల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు అందజేశారు. ట్రస్టు వ్యవస్థాపకుడు నోముల రాంచందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా విద్యార్థులతో కేక్ కట్ చేయించారు. హెచ్ఎం విజయ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుకునూర్‌లో వాటర్ బాటిళ్లు..

వేల్పూర్: మండలంలోని కుకునూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం హెచ్ఎం హరిచరణ్ సోదరుడు వసంత్‌సాయి రూ.20వేల విలువైన వంద స్టీలు వాటర్ బాటిళ్లు వితరణ చేశారు. భోజపల్లి సురేష్, రాజశేఖర్‌గౌడ్, శ్రీరాం లింబాద్రి, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాలకు ల్యాప్‌టాప్, టీవీ..

భీమ్‌గల్: మండలంలోని గోన్‌గొప్పుల ప్రభుత్వ పాఠశాలకు శనివారం రూ.50వేల విలువ గల ల్యాప్‌టాప్, ఎల్ఈడీ టీవీని రిటైర్డ్ ఏఎస్‌పీ చెరుకుపల్లి రవీందర్‌రెడ్డి అందజేశారు. వీడీసీ సభ్యులు, ఉపద్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

తాణాకలాన్‌లో స్వర్గరథం..

ఎడపల్లి: మండలంలోని తాణాకలాన్(తాడెం)కు చెందిన మంగళపల్లి పెద్దగంగారాం, సరస్వతీ కుమారుడు నర్సింహులు తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గ్రామానికి స్వర్గరథం అందజేశారు. మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి, ఆకుల సురేష్, శ్రీనివాస్, రాజరెడ్డి, సూర సాయిరెడ్డి, అర్వింద్ పాల్గొన్నారు.

మోస్రాలో వైద్య శిబిరం



వర్ని: మండల కేంద్రంలో శనివారం ప్రభుత్వ యునాని వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం శనివారం నిర్వహించారు. శిబిరంలో పలువురికి పరీక్షలు నిర్వహించి, మందులను అందజేశారు. వైద్యసిబ్బంది రాజ్ కుమార్, వందన, అభినేత్రి, రమేష్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

కోనసముందర్‌లో..

కమ్మర్‌పల్లి: మండలంలోని కోనసముందర్‌లో శనివారం చౌట్‌పల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులు పలువురికి వైద్యపరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. పీహెచ్‌సీ వైద్యాధికారిణి సుప్రియ, హెచ్ఈవో సత్యనారాయణ, ఏఎన్ఎం అమృత పాల్గొన్నారు..

బాధిత కుటుంబాలకు ఎంపీ పరామర్శ..

బాల్కొండ: ముప్కాల్‌లో పలు బాధిత కుటుంబాలను శనివారం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ పరామర్శించారు. వారికి అండగా ఉంటామంటూ భరోసా ఇచ్చారు. నాయకులు ఏలేటి మల్లికార్జున్‌రెడ్డి, శ్రీనివాస్, సంతోష్‌రెడ్డి ఉన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి



మాక్లూర్: విద్యార్థులు క్రమం తప్పకుండా క్లాసులకు హాజరై, క్రమశిక్షణతో చదివాలని విజయ్‌రూరల్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ నరేందర్‌రెడ్డి అన్నారు. దాస్‌నగర్ వద్ద గల విజయ్ రూరల్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం బీటెక్ ఫస్టియర్ విద్యార్థులకు అవగాహన సమావేశం నిర్వహించారు. నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. క్రమం తప్పకుండా క్లాసులకు హాజరైతే సులువుగా ఉత్తీర్ణత సాధించవచ్చన్నారు. ప్రిన్సిపల్ శ్రీకాంత్, స్వప్న తదితరులు ఉన్నారు.

అవార్డుల ప్రదానం

మాక్లూర్: హైదరాబాద్‌లో శనివారం యూనివర్సియల్ మానిటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రయివేట్ పాఠశాలలకు అవార్డులు ప్రదానం చేశారు. మాక్లూర్ మండలం గుత్ప సీపీఆర్ఎం ఉన్నత పాఠశాల హెచ్ఎం నిత్యానందం ఎడ్యుకేషన్ ఐకాన్ అవార్డు అందుకున్నారు. ట్రస్ట్ చైర్మన్ శేఖర్, సభ్యులు మధుసూదన్‌రావు, రాఘవేంద్రరెడ్డి పాల్గొన్నారు.

సాహిత్య సృజనపై అవగాహన

మాక్లూర్: దాస్‌నగర్‌లోని మహిళ గురుకుల డిగ్రీ కళాశాలలో శనివారం ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు అధ్యక్షతన 'యువతరం సాహిత్య సృజన'పై అవగాహన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో రచయిత రాజేశ్వరశర్మ పాల్గొని, మాట్లాడుతూ.. కథలు శాస్త్రీయ విజ్ఞానానికి దోహదం చేస్తాయన్నారు. గరిపెల్లి అశోక్, వైస్ ప్రిన్సిపల్ సరిత, సంధ్య, దీప్తి పాల్గొన్నారు.

ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు అందిస్తాం



బోర్గాం(కె)లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి

మాక్లూర్: ప్రభుత్వ అందించే ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు అందించి, వారి రుణం తీర్చుకుంటానని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని అమ్రాద్, బోర్గాం(కె) గ్రామాలలో ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను శనివారం ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా బోర్గాం(కె)లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. తనకు ఇద్దరు ప్రత్యర్థులు ఎన్నికల్లో గట్టి పోటీనిచ్చిన నేపథ్యంలో కూడా నియోజకవర్గ ప్రజలు తనపై నమ్మకం ఉంచి ఓట్లు వేసి గెలిపించిన విషయాన్ని ప్రస్తావించారు. నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తానని చెప్పారు. ప్రభుత్వం అందించే ఎలాంటి సక్షేమ పథకం అయిన అర్హులకు అందకపోతే తన దృష్టికి తేవాలన్నారు. ఎంపీడీవో క్రాంతి, తహసీల్దార్ శేఖర్, ప్రత్యేకాధికారి ముత్తెన్న, గంగోనే సంతోష్, రామావత్ సురేష్‌నాయక్, అనిల్‌కుమార్, సత్యం, ఒడ్డేన్న, సుబ్బారావు, వినోద్, శివలాల్, ప్రవీణ్‌రెడ్డి, రాజేశ్వర్, ముప్పా గంగారెడ్డి పాల్గొన్నారు.

రైతులు ఆందోళన చెందవద్దు



కోటగిరిలో మాట్లాడుతున్న ఏనుగు రవీందర్‌రెడ్డి

రుద్రూర్: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులందరికీ రుణమాఫీ చేస్తుందని, ఎవరు కూడా ఆందోళన చెందవద్దని మాజీ ఎమ్మెల్యే, బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఏనుగు రవీందర్‌రెడ్డి అన్నారు. కోటగిరిలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రుణమాఫీ రాని రైతులు ఆందోళన చెందవద్దని, ప్రతిపక్ష పార్టీలు రెచ్చగొట్టే మాటలు నమ్మవద్దని కోరారు. ఏఈవోలను కలిసి దరఖాస్తులు అందచేయాలని సూచించారు. కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో కురిసిన వర్షం



రెంజర్లలో నేలకొరిగిన వృక్షం



వెంచిర్యాల్‌లో ప్రవహిస్తున్న పెద్దవాగు

ఎడపల్లి(బోధన్): మండలంలోని పలు గ్రామాల్లో శనివారం సాయంత్రం వర్షం కురిసింది. వర్షంతో పాటు ఈదురుగాలులు వీచడంతో తానాకాలన్ రోడ్డుపై చెట్లు విరిగిపడిపోయాయి. దీంతోపాటు మోస్రా, జాన్కంపేట రోడ్డుపై చెట్లు పడిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పాడింది. స్థానికులు వాటిని తొలగించడంతో రాకపోకలు సాగాయి.

బాల్కొండ: బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాల పరిధిలో శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం ఉదయం వరకు వానా కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పొలాల్లో వర్షపు నీరు చెరువును తలపించేలా ప్రవహించింది. గాలితో కూడిన వర్షం కురువడంతో చెట్లు నేలకొరిగాయి. గత వారం రోజుల నుంచి వర్షాలు కురవడంతో పెద్దవాగుకు జల కళ వచ్చి పడింది. పెద్దవాగు ఒక్కసారి ప్రవహిస్తే ఒక్క పంటకు సరి పడే నీరు బోరు బావుల్లో వస్తుందని అన్నదాతలు అంటున్నారు.

ఆధ్యాత్మికం..

అఖండ శివనామ సప్తాహం ప్రారంభం



రుద్రూర్: కోటగిరిలోని పోచారం కాలనీ అభయ బస్వేశ్వర ఆలయంలో శనివారం అఖండ శివనామ సప్తాహం ప్రారంభమైంది. వారం రోజుల పాటు స ప్తాహం కొనసాగుతుందని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. సుంకిని మహరాజ్ సిద్ధి లింగేశ్వరప్ప, దామరంచ నాగభూషణం అప్పా ఆధ్వర్యంలో కలశ స్థాపన చేశారు.

హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు

రుద్రూర్: మండల కేంద్రంలోని శ్రీ హనుమాన్ ఆలయం, మండలంలోని అంబం(ఆర్) గ్రామంలోని అంజన్న ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో అన్నదానం ఏర్పాటు చేశారు. రుద్రూర్‌లో కందూర్ రాజు ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

- స్క్రీన్-1 – డిమోంటి కాలనీ (తెలుగు) - 11.35, వెడ్డింగ్ డైరీస్ (తెలుగు) - 2.40, భీమవరం పీఎస్ పరిధిలో - 5.20, ఏలియన్ రోములస్ (తెలుగు)- 7.45 స్త్రీ - 2 (హిందీ) - 10. 30
- స్క్రీన్-2 – ఏలియన్ రోములస్ (తెలుగు)- 10.15 ఆయ్ (తెలుగు) - 1.00 తంగలాన్ - 4.05 స్త్రీట్-2 (హిందీ) - 07.25 మారుతినగర్ సుబ్రమణ్యం - 10.40
- స్క్రీన్-3 – యజ్ఞ (తెలుగు) - 10.15 కమిటీ కుర్రోళ్లు (తెలుగు) - 1.05 డిమోంటి కాలనీ -2 (తెలుగు) - 4.20, 10. 30 ఆయ్ - 7.25
- స్క్రీన్-4 – మారుతినగర్ సుబ్రమణ్యం - 12.55 7.00 రేవ్(తెలుగు) - 4.05 తంగలాన్(తెలుగు) - 10.05

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతాఏషియన్) నిజామాబాద్

- స్క్రీన్-1 ఆయ్ (తెలుగు) - 10.20, 4.20, 10.30 తంగలాన్ (తెలుగు) 1.20, 7.20
- స్క్రీన్-2 డిమోంటి కాలనీ-2 (తెలుగు) - 10.25, 10.20, స్త్రీట్-2 (హిందీ) - 1.30, కమిటీ కుర్రోళ్లు (తెలుగు)-4.30 మారుతీనగర్ సుబ్రహ్మణ్యం (తెలుగు) - 7.30
- స్క్రీన్-3 స్త్రీట్-2 (హిందీ) - 10.20, 10.20, మారుతీనగర్ సుబ్రహ్మణ్యం (తెలుగు) - 1.20, డిమోంటి కాలనీ-2 (తెలుగు) - 4.20, డబుల్ ఇస్మార్ట్ (తెలుగు) 7.10

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్) నిజామాబాద్

- స్క్రీన్-1 స్త్రీట్-2 (హిందీ) -10.00, 4.30, 10.50, కమిటీ కుర్రోళ్లు (తెలుగు) - 1.15, 7.45
- స్క్రీన్-2 ఏలియన్ రోములస్ (తెలుగు) - 10.15, ఆయ్ - 1.00, తంగలాన్ - 4.05, స్త్రీట్ -2 (హిందీ) - 7.25, మారుతీనగర్ సుబ్రహ్మణ్యం - 10.40
- స్క్రీన్-3 డిమోంటి కాలనీ-2 (తెలుగు) - 10.20, 4.40, 10.30, స్త్రీట్-2 (హిందీ) - 1.25, ఏలియన్ రోములస్ (ఇంగ్లీష్) - 7.45
- స్క్రీన్ -4 వెడింగ్ డైరీస్ (తెలుగు)-10.55, మారుతీ నగర్ సుబ్రహ్మణ్యం (తెలుగు) - 1.35, 7.40, రేవు (తెలుగు)-4.45, ఇంద్ర (తెలుగు) - 10.50
- దేవి తంగలాన్ (తెలుగు)
- నటరాజ్ కమిటీ కుర్రోళ్లు (తెలుగు)
- విజయ్ మిస్టర్ బచ్చన్ (తెలుగు)
- లలితామహల్ డబుల్‌ఇస్మార్ట్ (తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	74,100	వెండి (కిలో)	88,900
22 క్యారెట్స్	68,357		

– నిజామాబాద్ బిజినెస్

సీజనల్ వ్యాధులపై అవగాహన

ఆర్మూర్: పట్టణంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై, పారిశుధ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. హెచ్ఎం నర్సయ్య, క్లబ్ అధ్యక్షుడు పృథ్వీరాజ్, సభ్యులు తిరుపతి, విజయానంద్, శ్రీధర్, రవి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.